ఐసెట్‌లో దీప్తికి 71వ ర్యాంకు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఐసెట్‌లో నరసన్నపేట మండలం మడపాంకు చెందిన లెంక దీప్తి 71వ ర్యాంకు సాధించింది. మొత్తం 200 మార్కులకు గానూ 140.96 మార్కులు సాధించారు. ఈమె కాకినాడ డిగ్రీ కళాశాలలో మేథ్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ (ఎంఇసి) చదివారు. తండ్రి శ్రీనివాసరావు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. తల్లి శాంతి గృహిణి. ఎంసిఎ చదివి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలన్నది తన లక్ష్యమని అభిప్రాయపడ్డారు. తమ కళాశాలలో చదివి మంచి ర్యాంకు సాధించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, సిఆర్‌టి ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు
- శ్రీకాకుళం, పలాస, ఇచ్ఛాపురంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పలాస, ఇచ్ఛాపురం

మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు ఎ.గణేష్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఫెడరేషన్ ఆధ్వర్యాన కార్మికులు శ్రీకాకుళం నగరపాలక సంస్థ, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం మున్సిపాల్టీలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు అనే పదాల్లో తేడా తప్ప చదువులు, పనులు ఒకటేనని చెప్పిన ముఖ్యమంత్రి మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడం వారిని మోసగించడమేనని విమర్శించారు. 30 ఏళ్లుగా మురుగుకూపాల్లో పనిచేస్తూ రాష్ట్ర జనాభాలో 40 శాతం ప్రజల అవసరాలను తీరుస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడంలో చిన్నచూపు చూస్తోందన్నారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు కార్మికులను, శాశ్వత స్వభావం కలిగిన మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 010 ద్వారా జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్లు అమలు చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 వేతనం చెల్లించాలని, అన్ని విభాగాల్లోని కార్మికులకు రక్షణ పరికరాలు పనిముట్లు భద్రతా సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఫెడరేషన్ నగర కమిటీ నాయకులు కళ్యాణ్‌రాజు, ధనాల యుగంధర్, ఆకుల శంకర్, డి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పలాస - కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్ వై.అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, యూనియన్ అధ్యక్షులు సిహెచ్.మురుగన్, కూర్మారావు, సీతమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు మండల కన్వీనర్ ఎ.రమేష్ పట్నాయక్, బాబులా లిమాయి, భాస్కర్, గోవింద్ లిమాయ్ తదితరులు పాల్గొన్నారు.



పలాస : వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

ఇచ్ఛాపురం : ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

విద్యార్థినికి ప్రతిభా పురస్కారాన్ని అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

విద్యతోనే ఉన్నతి సాధ్యం

ప్రజాశక్తి - ఆమదాలవలస, శ్రీకాకుళం అర్బన్

విద్యతోనే అన్ని రంగాల్లో ఉన్నతి సాధ్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆమదాలవలసలోని ఒక కళ్యాణ మండపంలో, శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఆయా నియోజకవర్గాల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలులో భాగంగా ప్రతిభా పురస్కారాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు విరజిల్లుతాయన్నారు. సివిల్స్‌లో చల్లా కళ్యాణి, నీట్‌లో బోర వరుణ్ చక్రవర్తి మంచి ర్యాంకులు సాధించి శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా కాదు విద్యల జిల్లా అని నిరూపించారని కొనియాడారు. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించడం వల్ల మరింత పట్టుదలతో కష్టపడి విజయాన్ని సాధిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల విద్య అవసరమని, అందువల్లే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. విద్యలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలవనుందన్నారు. కార్యక్రమాల్లో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, జెడ్‌పిటిసి ఆర్.దివ్య, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వి పద్మావతి, వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, దానేటి శ్రీధర్, బి.నారాయణమూర్తి, దుంపల శ్యామ్, మండవిల్లి రవికుమార్, ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.P. 06/2023

Between:
Balla Prasad Rao. -Petitioner
And:
Muni Srinu and Others. -Respondents.

To,
R-1. Muni Srinu, S/o Dalappadu, aged about 29 years, Hindu, Business, Resident at Door.No. 3-137, Munipeta, Chilakapalem, Etcherala Mandalam, Srikakulam District 532410.
R-2. Polipilli Vasu, S/o Venkata Apparao, aged about 35 years, Hindu, Business, PedaJalaripeta, Lawsonbay Colony, Visakhapatnam, Visakhaptnam District.
R-3. Kottapalli Hemanth Kumar, S/o Suri Babu, aged about 30 years, Hindu, Business, Resident of D.N.16/11/16/30, P N Colony, Near Venkateswara Temple, Fazulbegpeta, Kummariveedhi, Srikakulam - 532005.
R-4. Kalyanapu Lakshmana Rao, S/o Ramanna, aged about 57 years, Hindu, Business, R/o. Door no.4-3, Pishini Village, Ranasthalam Mandalam, Srikakulam District.
R-5. Chintakayala Durga Rao, S/o Not known, aged about 56 years, Hindu, Business, Resident at Door.No. 5-82, Nagavamsapu Street, Palakonda mandalam, Manyam paravatthipuram District.
R-6. Thonangi Raju, S/o Appala Swamy, aged about 24 years, Hindu, Student, Resident at Kithannapeta, Lakkavarapukota Mandal, Singarai, Vizianagaram - 53516.
R-7. Alaboina Ganesh, S/o Eswararao, aged about 23 years, Hindu, Business, R/o. Door No.1-88, Obulaiah palem Village, Vepada Mandal, Vizianagaram 535145.
R-8. Koyya Ramanaidu, S/o AppalaNaidu, aged about 25 years, Hindu, Business, R/o. Door No.1-4, RAIWADA, Visakhapatnam town and Mandalam Visakhapatnam - 531030.
R-9. Palika Narendra Kumar, S/o Eshwarrao, aged about 34 years, Hindu, Business, R/o. 6-6, Bazaruvidi, Pedapudi Mandalam, SHAHAPURAM, East Godavari-533462.
R-10. Reddi Mohanarao, S/o Venugopalarao, aged about 25 years, Hindu, Business, Resident of Door no. 1-8 Main Street, Sivarampuram village, Savaraddapanasa Post, Saravakota mandal, Srikakulam District- 532426.
R-11. Kuna Prasanth Kumar, S/o Anjaneyulu, aged about 26 years, Hindu, Business, Resident of Door no. 1-8, 3-1-65, Laxmudupeta Amadalavalasa, Srikakulam District-532185.
R-12. Menda Satyanarayana, S/o Dalappudu, aged about 37 years, Hindu, Business, Resident of Door no. 1-8, 3-1-65, Laxmudupeta Amadalavalasa, Srikakulam District-532185.
R-13.Dwarapudi Ramakrishna, S/o Narayana, aged about 45 years, Hindu, Business, Resident of Paturu Village, Seetharampuram, Vepada Mandal, Vizianagaram District-535161.
R-14. Polisetti Rajesh, S/o Trinadh, aged about 32 years, Hindu, Business, Resident of Telikaliveedhi, Near Kanyaka Parameswari Temple, Paravathipuram Mandala, Manyam District.
R-15.Bandi Someswararao, S/o Ramulu, aged about 23 years, Hindu, Business, Resident of Door no.2-203, Lopeta, Kesavarayunipalem, Laveru Mandalam, Srikakulam District - 532403.
R-16. Baggu Ramakrishna, S/o Appanna, aged about 25 years, Hindu, Business, Resident of Door no. -153, Baggu Veedhi, Chinna kongaram, ETCHERLA, Srikakulam District-532408.
R-17. Chippada Trinadhrao, S/o Sanyasappadu, aged about 36 years, Hindu, Business, Resident of H.No. 14-127, Pata HarijanaVeedhi, Jami, Vizianagaram District-535250.
R-18. Batna NarayanaRao, S/o Thrinada, aged about 25 years, Hindu, Business, Resident of Pedda Street, Boddam Village,Rajam Mandal, Vizianagaram District-532148.
R-19. Batna Sekhar, S/o Sankararao, aged about 25 years, Hindu, Business, Resident of Pedda Street, Boddam Village, Rajam Mandal, Vizianagaram District - 532148.
R-20. Gunda Chandar Rao, S/o Sankararao, aged about 24 years, Hindu, Business, Resident of ST Street, Boddam Village, Rajam Mandal, Vizianagaram District - 532148.
R-21.Gorla Viswanadham S/o KondalaRao, aged about 35 years, Hindu, Working In CPO Office, Resident of Beside sc corporation, District collector office, Srikakulam town and District.
R-22. Gorla Palli Siva, S/o Ramarao, aged about 33 years, Hindu, Business, Resident of H.No.1-15, Rajaveedi, Main Road, Pinatadivada, Denkada Mandal Vizianagaram District.
23.Kondagorri Giridhar, S/o Yerrayya, aged about 27 years, Hindu, Business, Resident of Main Road, Seethampeta, Seethampeta Mandal, and Srikakulam District.

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM., on 27-06-2023** before the Honourable Senior Civil Judge Court, Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

// By court order //
AMPOLU RAMBABU
Advocates, Srikakulam,
Cell: 9959204121

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రవికుమార్

విద్యార్థులను వంచిస్తున్న జగన్

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాల పేరు చెప్పి జగన్ ప్రభుత్వం విద్యార్థులను వంచన చేస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యాన 'ఫీజు ఎక్కడ కంస మామ' పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తోందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్, కాస్మోటిక్ ఛార్జీలను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా చెల్లిస్తున్నట్లు పేరు మార్చి ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హాస్టల్ విద్యార్థులకు రూ.19,500 ఇస్తే, వైసిపి ప్రభుత్వం రూ.15 వేలే ఇస్తోందని తెలిపారు.

ఎన్నికల ముందు పేద విద్యార్థులకు ఎంతవరకైనా చదివిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి పిజి చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. విలీనం పేరుతో రాష్ట్రంలో సుమారు 11 వేల పాఠశాలలు మూతపడ్డాయన్నారు. వాటిని వదిలేసి నాడు-నేడు పేరిట భవనాలకు రంగులు వేసి గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలగ ప్రహర్ష, ప్రధాన కార్యదర్శి సుమంత్ గురాల, వైస్ ప్రెసిడెంట్ జమ్ము సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు రోడ్డుకు ఉప్పు భూములు పరిశీలన

ప్రజాశక్తి - నౌపడ

మూలపేట పోర్టు అనుసంధాన రోడ్డుకు సంతబొమ్మాళి మండలం నౌపడ మూడు రోడ్ల కూడలి వద్ద ఉప్పు భూములను ఉప్పుశాఖ డిప్యూటీ కమిషనర్ వి.అనంతకుమార్, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. పోర్టు నిర్మాణ ప్రాంతం నుంచి టెక్కలి హైవే వరకు 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించనున్నారు. దీనికి నౌపడ, ఇజ్జువరం, తలగాం రైతుల జిరాయతీ భూములను సేకరించారు. నౌపడ నుంచి మూలపేట వరకు రోడ్డుకు సేకరించాల్సిన భూమి అధిక శాతం కేంద్ర ప్రభుత్వ ఉప్పుశాఖ ఆధీనంలో ఉంది. దీంతో ఆశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఎంతమేరకు ఉప్పు భూములు అవసరమవుతాయో పరిశీలించారు. ఎన్ఎస్ కంపెనీతో పాటు మరో 18 మంది రైతులు లీజుకు తీసుకున్న భూములు అవసరమవుతాయని గుర్తించారు. దీంతో రైతులు, ఎన్ఎస్ కంపెనీ యాజమాన్యం నుంచి వ్యతిరేకత ఏర్పడింది. విలువైన ఉప్పు భూములు తీసుకుంటే ఎంతమేర నష్టపరిహారం అందిస్తారో తమకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. దీంతో ఉప్పుశాఖ డిప్యూటీ కమిషనర్ ఆ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. త్వరలోనే కమిషనర్ ఈ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కరించాక అనుమతులు మంజూరైతే రోడ్డు నిర్మించుకోవచ్చని రెవెన్యూ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య, విఆర్‌ఒ ప్రసాద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూములను పరిశీలిస్తున్న అధికారులు

ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిశీలన

మూలపేట పోర్టు నిర్వాసితులకు నిర్మించనున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ స్థలాన్ని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇఇ ధర్మారావు పరిశీలించారు. రోడ్లు, కాలువలు ఎక్కడ వేయాలో లేఅవుట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 55 ఎకరాల్లో రూ.35 కోట్లతో అధునాతన వసతులతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ విష్ణుప్రియ, నౌపడ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అనంత్, ఖాన్ ఉన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీ లేఅవుట్ ను పరిశీలిస్తున్న అధికారులు

అంగన్వాడీల సమస్యలపై ఉదాసీనం

10, 11న కలెక్టరేట్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, సోంపేట, టెక్కలి రూరల్

అంగన్వాడీల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఆదినారాయణమూర్తి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కె.కళ్యాణి విమర్శించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ ఆధ్వర్యాన నగరంలోని ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాలే శరణ్యమన్నారు. జులై పదో తేదీన అఖిల భారత కోర్కెల దినాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలకు తెలంగాణలో కంటే తక్కువ వేతనం చెల్లిస్తున్నారని చెప్పారు. అక్కడ కంటే అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, మినీ కేంద్రాల కార్యకర్తలకు వేతనాల పెంపుతో పాటు గ్రాట్యుటీని అమలు చేయాలని కోరారు.

ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి గ్రాట్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుంచి అంగన్వాడీలకు టిఎ బిల్లులు చెల్లించడం లేదని చెప్పారు. యాప్‌లతో పనిభారం పెంచారని తెలిపారు. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్, ఎం.ఎస్.కె, తహశీల్దార్, ఎంపిడిఒ, రాజకీయ నాయకులు అంగన్వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జులై 10, 11న కలెక్టరేట్ వద్ద చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం అర్బన్ ప్రాజెక్టు సిడిపిఒ శోభారాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు టి.రాజేశ్వరి, కె.ప్రమీలాదేవి, వై.లీలారత్నం, టి.ఇందిర, డి.జ్యోతి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన తెలిపారు. అనంతరం సిడిపిఒకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, శ్రీదేవి, పద్మ, అరుణ, వనజ, తారక, సరస్వతి పాల్గొన్నారు.

సోంపేటలో ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు టి.హైమావతి, డి.మోహిని, వి.హేమలత, భాగ్యం తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

తెలుగు వారికి దశ దిశ శ్రీశ్రీ

శ్రీకాకుళం ప్రతినిధి : తెలుగు వారికి దశ దిశ శ్రీశ్రీ అని ప్రముఖ కథా రచయిత అట్టాడ అప్పల నాయుడు అన్నారు. మహాకవి శ్రీశ్రీ 40వ వర్ధంతి సందర్భంగా నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో 'శ్రీశ్రీకి కవితాంజలి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శ్రీకాకుళం సాహితీ స్రవంతి అధ్యక్షులు కె.శ్రీనివాసు అధ్యక్షతన 40 మంది కవులు స్వీయ కవితా పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ కవితా శక్తి అని, అభ్యుదయ రచయిత అని కొనియాడారు. సమాజానికి ఉపయోగపడే రచనలు చేసి అక్షర రూపంలో తెలుగు వారికి అందించారని చెప్పారు. శ్రీశ్రీ మంచి విమర్శకులని, కవులందరికీ కవితా శ్రీశ్రీ అని అన్నారు. రచయిత బాలభారతి మాట్లాడుతూ శ్రీశ్రీ సమాజంలో జరుగుతున్న సంఘటనలే అక్షరరూపంలో అందించారని చెప్పారు. అంతకుముందు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు గొంటి గిరిధర్, దాసరి రామచంద్రరావు, కుప్పిలి కామేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, కె.వాసవి, కె.వి.రాజారావు, ఎర్రమ్మ, వి.జి.కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అట్టాడ అప్పలనాయుడు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A. 158/2021 in O.S.132/2006

Between :
(1) Killamsetti Panduranga Rao
(2) Killamsetti Prakasa Rao
--Petitioners/ Plaintiffs.
And :
Puppala Venkata Ramana Rao & Others
--Respondents/Defendants.
To.
4. Puppala Himamsu. D/o Arun Kumar, Plot No.12, Aravind Apartments, Abidnagar, Akkayyapalem, Visakhapatnam 16.
5. Puppala Swapnil, S/o Arun Kumar, rest do.
7. Puppala Sai Lakshmi Deepika, D/o Vasudeva Rao, Plot No.115, MIG 1/B, Sector-6, MVP Colony, Visakhapatnam-17
8. Puppala Sampath, S/o Vasudeva Rao, rest - do
11. Puppala Srividya, D/o Venkatamohana Rao, Nanubala Street in Srikakulam.
12. Puppala Mamatha, D/o Venkata Mohana Rao, Nanubala Street in Srikakulam. 13. Puppala Sagar, S/o Venkata Mohana Rao, Nanubala Street in Srikakulam.

పై నంబర్ మెయిన్ పిటిషన్నూ, పిటిషనర్లు/ వాదులు మెయిన్ దావా ఓ.యస్. 132/2006 లో తే 11-09-2019 దీ ని జారీ కాబడిన ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ జారీ చేయమని కోరుచూ పై పిటిషన్నూ దాఖలు చేసి వున్నారు. సదరు పిటీషను లో 4,5,7,8,11,12 మరియు 13Respondents/Defendants అయిన మిమ్ములను మేజరులు (majors) గా declare చెయ్యమని కోరుచూ **under Order-32, Rule-12 C.P.C.** ప్రకారం పిటిషను దాఖలు చేసివున్నారు. సదరు పిటిషను లో respondents అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు **తే.17-07-2023 దీ కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా నాడు పగలు 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
ADVOCATES FOR THE PETITIONER.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A. 159/2021 in O.S. 132/2006

Between :
(1) Killamsetti Panduranga Rao
(2) Killamsetti Prakasa Rao
--Petitioners/Plaintiffs.
And :
Puppala Venkata Ramana Rao & Others
--Respondents/Defendants.
To,
2. Puppala Venkata Mohana Rao, S/o late Surya Rao, Door No.49-36-16D, Near White Field School, NGOs Colony, Akkayyapalem, Visakhapatnam-16.
3. Puppala Arun Kumar, S/o late Surya Rao, Plot No. 12, Aravind Apartments, Abidnagar, Akkayyapalem, Visakhapatnam.
4. Puppala Himamsu, D/o. Arun Kumar, - rest do-.
5. Puppala Swapnil, S/o Arun Kumar, -rest do-
7. Puppala Sai Lakshmi Deepika, D/o Vasudeva Rao, resident of rest do
9. Puppala Surendra Kumar, S/o Venkata Ramana Rao, Nanubala Street, Srikakulam.
10. Puppala Balabhaskara Rao, S/o Venkata Ramana Rao, Nanubala Street, Srikakulam.
11. Puppala Srividya, D/o Venkata Mohana Rao, Nanubala Street, Srikakulam.
12. Puppala Mamatha, D/o Venkata Mohana Rao, Nanubala Street, Srikakulam.
13. Puppala Sagar, S/o Venkata Mohana Rao, Nanubala Street, Srikakulam.
22. Baratam Anusha, D/o. Late Baratam Govinda, Door No. 12-5-62/A, Pedda Baratam Veedhi, Srikakulam.
23. Puppala Kousalya, W/o late Eswara Prasada Rao, Door No. 4-4-67, Nanubalavari Street, Srikakulam Town & District.

పై నంబర్ మెయిన్ పిటిషన్నూ, పిటిషనర్లు వాదులు మెయిన్ దావా ఓ.యస్. 132/ 2006 లో 11-09-2019 దీ ని జారీ కాబడిన ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ జారీ చేయమని కోరుచూ **under order-20, Rule-12 C.P.C** పై పిటిషన్నూ దాఖలు చేసివున్నారు. సదరు పిటిషనులో respondents అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు తే. **17-07-2023 దీ కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా నాడు పగలు 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
ADVOCATES FOR THE PETITIONERS.

ప్రతిభా పురస్కారాలతో ప్రేరణ

ప్రజాశక్తి- నరసన్నపేట

విద్యకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ప్రత్యేకంగా గుర్తింపు పొందారని ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయి జగనన్న ఆణిముత్యాలు పురస్కారసభ నిర్వహించారు. అఖిల భారత స్థాయి నీట్‌లో పోలాకి మండలానికి చెందిన బోర వరుణ్ చక్రవర్తికి మొదటి ర్యాంకు రావడం మనందరికీ గర్వకారణమన్నారు. జెడ్‌పి, ప్రభుత్వ, మున్సిపల్, ఎపి మోడల్, బిసి రెసిడెన్షియల్, ఎపి రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, కెజిబివి మేనేజ్‌మెంట్లలో విద్యాసంస్థలు ఉన్నాయని అన్నారు. ఒక్కో మేనేజ్‌మెంట్ పరిధిలోని సంస్థల్లో పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను సన్మానిస్తారని తెలిపారు. ఇలా నియోజకవర్గ స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పదో తరగతి విద్యార్థులు 678 మంది ఉన్నారన్నారు. ఇంటర్‌లో 662 మంది ఉన్నారని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేస్తున్నామన్నారు. జలుమూరు ఎంపిపి వాన గోపి, పోలాకి ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, నరసన్నపేట సర్పంచ్ బూరెల్ల శంకరరావు, పాగోటి రామారావు, చింతు రామారావు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

రణస్థలం: విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్‌కు ధీటుగా రూపుదిద్దుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. రణస్థలం మండల కేంద్రంలోని జె.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించి సన్మానించారు. ప్రథమ స్థానం విద్యార్థులకు రూ.15 వేలు, ద్వితీయ స్థానం విద్యార్థులకు రూ.పది వేలు, తృతీయస్థానం విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

రణస్థలం: పురస్కారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

టెక్కలి రూరల్ : విద్యకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పురస్కార సభ నిర్వహించారు. అనంతరం ప్రథమ బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.పది వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, జెడ్‌పిటిసి దువ్వాడ వాణి, ఎంపిపి అట్లా సరోజనమ్మ, డిప్యూటీ డిఇఒ గార పడాలమ్మ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : పురస్కారాన్ని అందజేస్తున్న శ్రీనివాస్

నరసన్నపేట : పురస్కారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

నందిగాం: నందిగాం బాలికల గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ సన్మానించారు. అనంతరం నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ్యాడ జయరాం, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, బోలుపద్ర సోమేశ్వరరావు, పోలాకి సాంబమూర్తి పాల్గొన్నారు.

జి.సిగడాం : స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో పదో తరగతిలో 582 మార్కులు సాధించిన పి.ఇందుకు జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలు, నగదును ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నా శ్యామ్యూల్, ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, ఎంఇఒ అరసాడ రవి పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న స్పీకర్ సీతారాం

అంగన్వాడీలకు నియామక పత్రాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని ఓ ప్రయివేట్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకులు, ఆశా కార్యకర్తల ఉద్యోగాల నియామక పత్రాలను అభ్యర్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణకు పాటుపడాలని అన్నారు. ప్రభుత్వ ఆలోచన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఐసిడిఎస్ పిఒ కొత్తకోట బాలామణి, వైసిపి నాయకులు దుంపల శ్యామ్, పొడుగు శ్రీనివాసరావు, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : అవగాహన కల్పిస్తున్న సిఐ సూర్యచంద్రమౌళి

దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

సమాజంలో నిత్యం జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో ప్రతిఒక్కరూ దిశ యాప్‌పై గురువారం అవగాహన కలిగి ఉండాలని టెక్కలి సిఐ సూర్య చంద్రమౌళి అన్నారు. టెక్కలిలో దిశ యాప్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్, ఇందిరాగాంధీ కూడలి తదితర ప్రాంతాల్లోని షాపింగ్ కాంప్లెక్స్, ఆటో స్టాండ్ వద్ద మహిళలతో, కళాశాలల విద్యార్థినులతో దిశ యాప్ నమోదు చేయించారు. ఈయనతో పాటు ఎస్ఐ ఎల్.రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

జి.సిగడాం : జి సిగడాంలో ఎస్ఐ చామంతుల రామారావు ఆధ్వర్యాన దిశ యాప్ డౌన్‌లోడ్‌పై గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారులను నిలుపుదల చేసి మరీ దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 మంది చేత దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించానని తెలిపారు. దిశ యాప్ మహిళలకు ఎంతో సురక్షిత, భద్రతను కలిగిస్తుందన్నారు. ఒక్కసారి ఎస్ఒఎస్‌పై నొక్కగానే కంట్రోల్ రూమ్‌కి సమాచారం వెళ్తుందని పేర్కొన్నారు. తక్షణమే బాధితుల దగ్గరికి పోలీసులు వచ్చే రక్షిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పొగరు శంకర్, రామకృష్ణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నేడు 'ఆణిముత్యాలు' అవార్డుల పంపిణీ

పలాస : కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ పరిధిలోని ఉత్తమ ప్రతిభకనర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులను పంపిణీ చేస్తామని ఎంఇఒ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు హరిబాబులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ప్రత్యేక ఆహ్వానితునిగా పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పాల్గొంటారని తెలిపారు.

చైతన్యవంతమైన రచనలు అవసరం

టెక్కలి : సమాజంలోని మానవుల్లో చైతన్యం తీసుకువచ్చే రచనలు ఎప్పటికైనా సజీవంగానే ఉంటాయని, వాటిద్వారా సాహిత్యంలోని మాధుర్యాన్ని చవిచూడవచ్చునని సర్వోదయ విద్యా సంస్థల అధినేత డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ప్రణవి కళాశాలలో గురువారం వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరానికి సమాజానికి శ్రీశ్రీ రచనలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ వినాయకరావు, రాయి సునీల్, పేడాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

రణస్థలం : అభ్యుదయ భావాలు కలిగిన కవి శ్రీశ్రీ అని, ఇలాంటి కవి యుగానికొక్కడని కవి, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ (ఈవేమన) అన్నారు. స్థానిక ఇడిదాసుల ఉచిత గ్రంథాలయంలో శ్రీశ్రీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషిని మనిషిలా చూడాలని, మనిషుల్లో మానవత్వం ఇంకిపోకూడదని, అదే దుస్థితి వస్తే ప్రశ్నించే ధైర్యం, తెగువ ఉండాలని, ఆ ధైర్యం, తెగువ ఇచ్చేవే అక్షరాలు అని చాటిచెప్పిన అభ్యుదయ కవి శ్రీశ్రీ అని అన్నారు. కష్టం చూసి కృంగి పోకూడదని, నష్టం వస్తే కలత చెందక కష్టాన్ని ఎదిరించి సుఖాన్ని సాధించాలని, ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, మరేదో ఇస్తారని ఎదురు చూడకుండా అక్షరంతో అభ్యుదయ భావాలు నేర్పిన నవశక కవి శ్రీశ్రీ అని అన్నారు. అనంతరం సాహిత్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఇడదాసుల తిరుపతిరాజు, విజయ్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

రణస్థలం : కవితా పుస్తకాలను అందజేస్తున్న ఈవేమన

ప్రతిభకు ప్రోత్సాహం

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: ఏటా ప్రతిభ గల విద్యార్థులకు పైడిభీమవరం డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమ యాజమాన్యం నగదు అందించి తన దాతృత్వాన్ని చాటుకుంటుందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పైడిభీమవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గోరు శ్యామల పదో తరగతి ఫలితాల్లో 583 మార్కులు సాధించి నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్ చదివేందుకు పేదరికం అడ్డుకావడంతో విషయం తెలుసుకున్న రెడ్డీస్ పరిశ్రమ యాజమాన్యం రూ.25 వేలు నగదును ప్రోత్సాహంగా ప్రకటించింది. ఈ చెక్కును డాక్టర్ రెడ్డీస్ యాజమాన్య భవనంలో గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ త్రినాథరావు, జెడ్‌పిటిసి సీతారాం, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, ఎపి మోడల్ స్కూల్ చైర్మన్ టి.బ్రహ్మాజీ, రణస్థలం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమణయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి బిఎ హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్, బిఎస్‌సి మేథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్, జువాలజీ, కెమిస్ట్రీ, ఆక్వా కల్చర్ కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ మధు ఉన్నారు.

వరుణ్ చక్రవర్తికి సన్మానం

పోలాకి : దేశవ్యాప్తంగా మే 7న నిర్వహించి ఇటీవల విడుదలైన నీట్ యుపి పరీక్షా ఫలితాల్లో దేశంలో ప్రథమ ర్యాంకును, ఇఎపి సెట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకును పోలాకి మండలం తోటాడకు చెందిన బోర వరుణ్ చక్రవర్తి సాధించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గురువారం స్వగ్రామంలో కలిసి దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా గ్రామస్తులు వరుణ్ చక్రవర్తిని ఊరేగించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పనాయుడు, భైరి భాస్కరరావు, రోణంకి కృష్ణంనాయుడు, లుకలాపు రాంబాబు, తాడేల మల్లేష్, చిట్టి సింహాచలం, మద్ది నాగేశ్వరరావు, పంచిరెడ్డి సింహాచలం, అలిగి రామారావు, పంగ సత్యం, ర్యాంకర్ తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి జి.ఆర్.రాధిక గురువారం సందర్శించారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌లో ముఖ్యమైన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాలు నియంత్రణకు రాత్రి వేళల్లో కూడళ్ల వద్ద గస్తీలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. నిరంతరం వాహనాలను తనిఖీ చేయాలన్నారు. అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈమె వెంట డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్ర మౌళి, స్థానిక ఎస్ఐ మధుసూదనరావు ఉన్నారు.

సమయపాలన తప్పనిసరి

జలుమూరు: సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపిడిఒ ఐ.వి. అప్పారావు సూచించారు. మండల కేంద్రంలోని సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను తనిఖీ చేశారు. ఈయనతో పాటు ఇఒపిఆర్‌డి పి.ఉమామహేశ్వరరావు ఉన్నారు.

రేపు రక్తదాన శిబిరం

పలాస : పలాస ప్రభుత్వాస్పత్రిలో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ టి.సీతారామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పలాస డివిజన్ పరిధిలో రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్దతు ధరపై జీడి వ్యాపారులతో చర్చ

సమావేశంలో మాట్లాడుతున్న రామేశ్వరరావు

పలాస: మధ్యవర్తిత్వం, గ్రామ కమిషన్లు లేకుండా 80 కిలోల ఉద్దానం జీడి పిక్కలు బస్తా రూ.8 వేలుకు కొనగోలు చేయడాని తాము సిద్ధంగా ఉన్నామని జీడి వ్యాపారులు స్పష్టం చేశారు. స్థానిక పద్మనాభపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్ అధ్యక్షతన పలాస, పారిశ్రామికవాడ జీడివ్యాపారులు సంఘం నాయకులతో జీడి పిక్కల రేట్ల వ్యవహారంపై ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రస్తుతం రైతులు, రైతు సంఘ నాయకుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు ధరపై ఆందోళన జరుగుతున్న దృష్ట్యా వ్యాపారులతో ఎఎంసి అధికారులు చర్చించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వ్యాపారులు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో జీడి పప్పు ఎగుమతులు పూర్తిగా పడిపోయాయని, తమ వద్ద ఉన్న నిల్వలు ఏ విధంగా అమ్ముకోవాలో తెలియని అయోమయం పరిస్థితిలో ఉన్నామని వ్యాపారులు చెప్పారు. దేశవ్యాప్తంగా మార్కెట్‌లో బస్తా 80 కిలోలు రూ.7,200కు లభ్యమవుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో రైతులు ప్రకటించిన మద్దతు ధరకు కొనగోలుకు తాము ముందుకు రాలేమని వ్యాపారులు స్పష్టం చేశారు. రూ.8 వేలకు ఉదానం జీడి పిక్కలు కొనగోలు చేయగలమని, దీంతో పాటుగా గ్రామ కమిషన్ రూ.200, బ్రోకర్ల కమిషన్ రూ.100 మినహాయించాలని వివరించారు. పిక్కలు కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెందిన బ్యాంకు ఖాతాలో నగదు చెల్లిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఇరు సంఘాల అధ్యక్షులు మల్లా సురేష్‌కుమార్, రామేశ్వరరావు, కార్యదర్శులు కె.వి.శివకృష్ణ, తూముల శ్రీనివాసరావు, కోశాధికారులు పట్నాన రవి కాంత్, శాసనపురి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓర్వలేక తప్పుడు ఆరోపణలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనపై తప్పుడు ఆరోపణలు, కథనాలు సృష్టిస్తున్నారని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తను తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ఛాలెంజ్ చేశారు. తాను ఎవ్వరికీ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పలేదని, తన దగ్గరకు ఎవరూ రాలేదని అన్నారు. తన 12 ఏళ్ల రాజకీయ జీవితంలో తను ఎలాంటి వాడినో అందరికీ తెలుసునని అన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారి పేర్లు త్వరలో వెల్లడిస్తానన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు డాక్టర్ గోవిందరెడ్డి, వార్డు కౌన్సిలర్ బి.జగన్ ఉన్నారు.

మాట్లాడుతున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

మెళియాపుట్టి : కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలలో జగనన్న విద్యా కానుకల కిట్లను విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల రూపురేఖలు మారాయని, మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. నియోజకవర్గం పరిధిలో 390 పాఠశాలలకు సంబంధించి 23,536 మంది విద్యార్థులకు జెవికె కిట్లను అందజేస్తున్నామని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు, జగనన్న ఆణిముత్యాలు మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.దేవేందరరావు, ఎపిఎం లలిత, జెడ్‌పిటిసి జి.ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్, సిడిపిఒ ఎస్.నీరజ, కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్.రమ్య, పి.జయముని పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.లింగరాజు అధ్యక్షతన విద్యార్థులకు జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పాలిన ఉమామహేశ్వరరావు, పిఎంసి చైర్మన్ పాలిన పాపారావు, వైస్ సర్పంచ్ గుంట సత్యం సభ్యులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు జగనన్న విద్యా కానుకల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : విద్యార్థినులతో శ్రీనివాసరావు

బైక్ కీని అందజేస్తున్న ఎండీ మూర్తి

హోండా షైన్ కొత్త బైక్ విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ద్విచక్ర వాహనాల విక్రయాల్లో అగ్రగామి సంస్థగా పేరున్న త్రిష హోండా మరో సరికొత్త హంగులతో షైన్-100 సిసి వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసింది. నగరంలోని పెద్దపాడు వద్ద గల షోరూంలో సంస్థ ఎమ్‌డి మూర్తి ఈ బైక్‌ను గురువారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. సరికొత్త ఫీచర్స్, అందుబాటులో ధరలకు ఈబైక్‌ను కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.

'అన్నా క్యాంటీన్'కు వితరణ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో పేదల కోసం ఏర్పటు చేసిన అన్న క్యాంటీన్‌కు స్థానిక రైస్ మిల్లు యజమాని సకలభక్తుల వైకుంఠరావు రూ.10 వేలను వితరణగా గురువారం అందజేశారు. తన పుట్టిరోజు సందర్భంగా పేదలకు రూ.5లకే భోజనం అందించే నేపథ్యంలో అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, వెలమల కామేశ్వరరావు, కోరాడ పెద్దగోవింద, బోయిన ఋత్విక్, లాడి శ్రీనివాస్, కోరాడ గోవిందరావు, సాసుమంతు ఆనందరావు పాల్గొన్నారు.

కొండల పైకి సరుకుల తరలింపు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

కొండపై ప్రాంతాల్లో నివసిస్తున్న కేరాసింగి, గూడ తదితర గ్రామాల గిరిజనులకు నిత్యవసర సరుకులను అందించేందుకు ట్రాక్టర్ ద్వారా లబ్ధిదారులకు గురువారం చేరవేశారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో నిత్యవసర సరుకులు పంపిణీ సరళితరమైంది. ఇప్పటివరకు గిరిజనులు తమకందించే నిత్యవసర సరుకులు భుజాలపై మోసుకొని వెళ్లేవారు. దీంతో ట్రాక్టర్‌పై నిత్యవసర సరుకులు తరలించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్ఒ డి.వెంకటరమణ, తహశీల్దార్ పి.సరోజని, సిఎస్ డిటి భీమారావు విఆర్ఒ రత్నం పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మత్స్యకార యువతకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి- సోంపేట

ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మత్స్యకార యువకుల నుంచి సొమ్ములు దండుకొని మోసం చేసిన అధికార పార్టీ నాయకులు తిరిగి సొమ్ము చెల్లించి, యువకులకు న్యాయం చేయాలని తీర ప్రాంత మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐక్యవేదిక సభ్యులు సూరాడ చంద్రమోహన్, బి.బాబూరావు, ఎల్.గోపాల్, బి.తమారావు, ఎస్.గురుమూర్తి, జి.కూర్మారావు, ఎస్.జీవన్‌రావు, బి.సూర్యనారాయణ, వి.కృష్ణారావు గురువారం విలేకరులతో మాట్లాడారు. భవిష్యత్‌పై ఆశతో ఇళ్లు తాకట్టు పెట్టి డబ్బులు ఇచ్చిన యువకులకు ఉద్యోగాలు ఇప్పించకపోగా, వారు ఇచ్చిన సొమ్ము తిరిగి చెల్లించామంటే అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రవర్తన సరికాదన్నారు. ఇప్పటికైనా యువకుల నుంచి డబ్బులు తీసుకున్న వ్యక్తి తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో యువకుల కోసం ఐక్యవేదిక తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

పిఎసిఎస్ గొడౌన్‌ను ఖాళీ చేయాలి

నోటీసు అందజేస్తున్న కృష్ణారావు

ప్రజాశక్తి- కొత్తూరు

ఆదరణ-2 పథకం పనిముట్లు ఉంచేందుకు పిఎసిఎస్ గొడౌన్‌ను మండల పరిషత్ అధికారులు అద్దెకు తీసుకున్నారని, గత 53 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో బకాయి పేరుకుపోయిందని, తక్షణమే అద్దె చెల్లించి గొడౌన్‌ను ఖాళీ చేయించాలని పిఎసిఎస్ ముఖ్య నిర్వహణాధికారి ఎస్.కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఎంపిడిఒ పావనికి గురువారం పిఎసిఎస్ తరుపున అద్దె చెల్లించాలని కోరుతూ నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ-2 పథకం పనిముట్లు ఉంచేందుకు 2018 ఆగస్టు నెలలో అద్దెకు తీసుకున్నారని అన్నారు. 2019 జనవరి నెలలో రూ.పది వేలు అద్దె చెల్లించారని తెలిపారు. అలాగే అదే ఏడాది ఏప్రిల్‌లో రూ.40 వేలు చెల్లించినట్లు పేర్కొన్నారు. అక్కడ నుంచి 53 నెలల అద్దె రూ.5.30 లక్షలు అద్దె బకాయి ఉందని అన్నారు. తక్షణమే బకాయి చెల్లించి భవనాన్ని ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొన్నారు. గొడౌన్ లేక ఎరువులు వ్యాపారం స్తంభించిపోయిందన్నారు. దీంతో రైతులకు సేవ చేయలేకపోతున్నామని, సంఘం కూడా నష్టాల్లో ఉందని అన్నారు. ఈ విషయంపై స్పందించకుంటే టెక్కలి ఎల్ఎసిఒ కోర్టులో కేసు వేస్తామని అన్నారు.

ప్రీ స్కూల్ విద్య పిల్లలకు అవసరం

ఇచ్ఛాపురం : ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రీస్కూల్ విద్య పిల్లలకు చాలా అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లలన అంగన్వాడీ స్కూల్‌కు పంపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని బెల్లుపడ అంగన్వాడీ కార్యాలయం వద్ద జన భాగీదారి కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, 3 నుంచి ఐదేళ్ల పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. చిన్నారులు ఆడుతూ... పాడుతూ విద్యను నేర్చుకోవడానికి అంగన్వాడీ కేంద్రం చక్కని వేదిక అని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రాజెక్టు అసిస్టెంట్ ఆఫీసర్ లావణ్య, కార్యకర్త పాల్గొన్నారు.

పలాస : అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని మున్సిపల్ ఐదో వార్డు కౌన్సిలర్ కె.మాధవరావు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యాన తాళభద్ర కాలనీలో జన భాగీదారి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తాళభద్ర, శాంతినగర్ కాలనీ, జయరామచంద్రపురం, పెంటిభద్ర అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిటి: అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. మండలంలోని గొండ్యాలపుట్టుగ అంగన్వాడీ కేంద్రంలో గురువారం జనభాగిదారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న పిల్లలను రెండేళ్ల నుంచి అంగన్వాడీలకు పంపించాలని, తద్వారా వారికి నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు నర్సరీ విద్య కూడా నేర్పిస్తారని అన్నారు. ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పించిన అంగన్వాడీల పరిరక్షణ మనపై ఉందని, బాలింతలు, చిన్నపిల్లలు కచ్చితంగా అంగన్వాడీలకు వచ్చేలా ప్రతిఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవాడ కుమారి, ఎంపిటిసిలు పి.నీలాచలం, డి.హేమలత, పిన్నింటి జయరాం, డి.ధర్మారావు, డి.దుర్యోధన పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: అంగన్వాడీ కేంద్రాల్లో ఆటా పాటలతో పిల్లలు చదువు నేర్చుకుంటారని గోవింద పురం కార్యదర్శి నరేష్ అన్నారు. గోవిందపురం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త ఎం.కరుణ అధ్యక్షతన జనభాగిదారి కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు జీవితంలో మొదటి ఆరేళ్లు విలువైనవని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఎంసి చైర్మన్ పాలిన పాపారావు పాల్గొన్నారు.

కవిటి : చిన్నారులతో మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు

జి.సిగడాం : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటాపాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం ప్రభుత్వం అందజేస్తుందని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ డి. కుమారి అన్నారు. మండలంలోని ధాలేంరాజు, సిహెచ్.గ్రహారం, జాడ, జగన్నాథవలస క్లస్టర్లలో జన భాగిదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు జి.గౌరి, ఎ.అరుణకుమారి, వి.వి. సిహెచ్.లక్ష్మి, ఎల్.గుండాలమ్మ, రమణమ్మ, ఇందుమతి, విజయలక్ష్మి, జగదీశ్వరి, పార్వతి పాల్గొన్నారు.

త్వరితగతిన బీమా దరఖాస్తులు

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్ సచివాలయం అడ్మిన్లకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం, మెప్మా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హౌసింగ్ దరఖాస్తులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి గృహాలు మంజూరు చేశారు, ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉన్నారా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

టీ షర్టులను పంపిణీ చేస్తున్న వెంకటరావుచిట్టి

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

పలాస: యువత చదువుతో పాటు క్రీడలు అవసరమని పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావుచిట్టి, 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి అన్నారు. కాశీబుగ్గ సుదికొండ కొండమ్మతల్లి క్రికెట్ టీమ్ సభ్యులకు శిష్ట గోపి పుట్టిన రోజు సందర్భంగా సొంత నిధులతో టీషర్టులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంత గానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పలాస టౌన్ సచివాలయల కన్వీనర్ బడగల బల్లయ్య, 20వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావు, 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్, బగాది సింహాచలం, ప్రసన్న పాల్గొన్నారు.

పూడికలను తొలగిస్తున్న యువకులు

యువత శ్రమదానం

టెక్కలి : మండలంలోని జెండాపేటకు చెందిన యువకులు శ్రమదానంతో చెరువులో గురువారం పూడికతీత పనులు చేపట్టారు. గ్రామానికి సమీపంలోని చెరువు ద్వారా రక్షిత తాగునీటి పథకానికి నీరు చేరుతుంది. అటువంటి చెరువులో పచ్చిక బయళ్లతో సిల్టు పేరుకుపోయింది. దీంతో గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి కుళాయిల ద్వారా బురదనీరు వస్తుంది. గ్రామానికి చెందిన సామాజిక విభాగం కార్యకర్త అనపాన షణ్ముఖరావు అధ్యక్షతన పది మంది యువకులు మూడు రోజుల నుంచి చెరువులో సిల్టుతీత పనులు చేపడుతున్నారు. ఇదే సమయంలో చెరువును శుభ్రం చేసి రానున్న ఖరీఫ్ సమయానికి సాగునీరు అందించేందుకు వీలుగా ఉంటుందని యువకులు భావిస్తున్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని సుంకిడి పంచాయితీ పరిధిలోని కొర్రాయిపేట, జరాబంద కూడలి వద్ద బస్సు సెంటర్ నిర్మాణానికి ఎంపిపి ఎన్.దాసు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ షెల్టర్ లేకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులను ఈ ప్రాంత ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాస్కరరావు, మోహనరావు, విశ్వనాథం, శ్రీకృష్ణ, సన్యాసి, పద్మ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి దాసు

రక్తదాతలకు సత్కారం

దేవిడ్‌ను సత్కరిస్తున్న డాక్టర్ అనురాధ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రపంచ రక్తదాతల వారోత్సవాల్లో భాగంగా న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యాన జిల్లా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ భవనంలో రక్తదాతలకు జిల్లా అదనపు ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్ అనురాధ గురువారం సత్కరించారు. న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డాక్టర్ టి.మణికంఠ, డాక్టర్ మంత్రి వెంకటస్వామి, సిక్కోలు యువశక్తి ఫౌండర్ డాక్టర్ గీతాశ్రీకాంత్, రోటరీ జైశ్రీరామ్, మాదారపు దేవిడ్, సురేంద్ర, శ్రీశ్రీ ఫౌండేషన్ శ్రీకాంత్, గ్రీన్ సిటీ మణిశర్మ, ధర్మశాస్త్ర ట్రస్టు సంతోష్, ప్రశాంత్, ప్రతాప్, హరి, డాడీ హెల్పింగ్ హాండ్స్ ప్రభాస్ సూర్య, విజయ్, ఆపద్బాంధవ చంద్రశేఖర్, మదర్ లవ్ సుప్రజ, జిల్ ఫౌండేషన్ సత్యసాయి, డాక్టర్ ప్రియాంక, అల్లు అర్జున్ ఫ్యాన్స్ నవీన్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు, కె.వెంకటరమణ, డ్రగ్ అసోసియేషన్ కరుణాకర గుప్తా, మణికంఠ, రవి సహు, సిక్కోలు చేయూత మల్లేశ్వరరావు, రమేష్, శివ తేజలను దుశ్శాలువలు కప్పి జ్ఞాపికలను అందజేశారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని హెచ్ఎం, ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్పర్సన్ పి.రాజ్యలక్ష్మిలను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన బదిలీల్లో పలువురు సబ్జెక్టు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని, అదే సంఖ్యలో తమ పాఠశాలకు ఉపాధ్యాయులు బదిలీల్లో రాలేదని అన్నారు. దీంతో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. వాస్తవానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 70 పోస్టులు మంజూరయ్యాయని అన్నారు. కేవలం 35 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. చాలాకాలంగా ఉపాధ్యాయుల కొరత పాఠశాలలో ఉందని తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న సింహాచలం

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

పలాస : పలాస డివిజన్ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని విద్యుత్ ఎస్ఇ ద్వైవప్రసాద్ అన్నారు. పలాస విద్యుత్ కార్యాలయం ఆవరణలో డిఇఇ కార్యాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలాస కేంద్రంగా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు స్థానిక డిఇఇ కార్యాలయం పరిధిలోకి వస్తున్నాయని తెలిపారు. అనంతరం కొత్త కార్యాలయం డిఇఇగా జి.ప్రసాదరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. టెక్కలి ఇఇ రాజశేఖర్, కృష్ణమూర్తి, కాశీబుగ్గ, పలాస, మందస ఎఇలు నాగభూషణ్, వివేక్, యోగి, టెక్కలి డివిజన్ విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గార రాజారావు, కార్యదర్శి నక్క లోకేశ్వరరావు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

యోగా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగదీశ్వరరావు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

నిత్య జీవితంలో యోగా అంతర్భాగం కావాలని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా వారోత్సవాలను గురువారం ప్రారంభించి, వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ఒత్తిడి తగ్గి శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా విభాగాధిపతి ఈశ్వరరావు, యోగా అధ్యాపకులు అర్జున మాట్లాడుతూ యోగా కార్యక్రమాలు వారం రోజులు పాటు యూనివర్సిటీలో క్విజ్ పోటీలు, యోగాసనాలు, పిపిటి వారం రోజుల పాటు యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కె.మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.శ్రీనివాసరావు, రఘుపతిరావు, పిఆర్ఓ మామిడి షణ్ముఖ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా నిశ్చల బాధ్యతల స్వీకరణ

జి.సిగడాం: జి.సిగడాం ఎంపిడిఒగా కె.నిశ్చల గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేసిన ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా పనిచేసిన శ్రీనివాసరావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. కోటబొమ్మాళి ఇఒపిఆర్‌డి పనిచేస్తూ... ఉద్యోగోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను, ఎంపిపి మీసాల సత్యవతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మండల పరిషత్ సిబ్బంది, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్థానికులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలా తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఎఒ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహనరావు, శ్రీనివాసులు, నేతాజీ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఒ నిశ్చల

అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ వెంకటసత్యం

ఇంటింటికీ తాగునీరు

ప్రజాశక్తి- బూర్జ

పంచాయతీ ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని వైకుంఠపురం సర్పంచ్ వెంకట సత్యం అన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి ట్రయిల్ రన్‌ను బొడ్డపాడులో గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు నెలల క్రితం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శ్రీకారం చుట్టారని అన్నారు. నీటిని వీధుల్లోకి విడిచిపెట్టకుండా సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి ఎం.మోహనరావు, కార్యదర్శి హెచ్.సూర్యకుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మనోజ్, సచివాలయం సిబ్బంది, జెజెఎం టీమ్ సభ్యులు గణపతి, సంతోష్ పాల్గొన్నారు.

స్టడీసర్కిల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేంద్ర ప్రభుత్వంలో అధికారిగా 20 ఏళ్ల పాటు పని చేసి, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలో కొమనాపల్లి వెంకట రామరాజు భాగస్వామిగా ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలోని ఆర్ఆర్ ఐఎఎస్ పేరిట స్టడీ సర్కిల్‌ను నెలకొల్పి సివిల్స్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1, 2, 3 తదితర ఉద్యోగాల పోటీ పరీక్షలకు తనవంతు బాధ్యతగా శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం స్టడీ సర్కిల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్‌డిఒ పి.ఎం.జె.బాబు, డిసిసిబి మాజీ చైర్మన్ సింతు సుధాకర్, టిడిపి అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, తెలికుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణమూర్తి, చిన్నారావు, పి.విజయరాం పాల్గొన్నారు.

వరిగడ్డితో మల్చింగ్ చేస్తున్న రైతులు

'మల్చింగ్'తో పంటలకు మేలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మల్చింగ్ చేయడం వల్ల నేల భూతాపానికి గురికాకుండా నేలలోని పంటలకు అవసరమైన సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవిరావు తెలిపారు. మండలంలోని నిమ్మతొర్లాడలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యాన పది మంది రైతులు సామూహికంగా 12 ఎకరాల విస్తీర్ణంలో నవధాన్యాలు విత్తనాలు పొలంలో గురువారం వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని దాదాపు రైతులు అందరి చేత ఈ నవధాన్యాల విత్తనాలను పొలాల్లో వేయిస్తున్నామని తెలిపారు. విత్తనాలు వేసిన తరువాత వరిగడ్డితో పొలంలో మల్చింగ్ చేయించామని తెలిపారు. పొలాన్ని ఖాళీగా ఉంచకుండా మల్చింగ్ చేసుకోవాలని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయునికి సన్మానం

జి.సిగడాం : మండలంలోని సీతారాంపురం ఎంపిపి పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు మాడుగుల దేశప్ప ఇటీవల దవలపేటకు బదిలీ అయ్యారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులు, గ్రామస్తులు దుశ్శాలువ కప్పి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, వైస్ చైర్మన్ సీతాలక్ష్మి, గోవింద, కేతం గోవింద, కల్లూరి తవిటియ్య పాల్గొన్నారు.